RNI-TELTEL/2017/72695

శుభ

# తెలంగాణ

20 జూలై 2023

గురువారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :135

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## అమిత్ షాతో పవన్ కల్యాణ్ భేటీ



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఎన్డీయే సమావేశం కోసం ఢిల్లీకి వెళ్లిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ బుధవారం రాత్రి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కలిశారు. ఇరువురు దాదాపు పదిహేను నిమిషాలు వివిధ అంశాలపై చర్చించుకున్నారు. జనసేనాని అంతకుముందు రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇంఛార్జ్ మురళీధరరావును కలిశారు. అమిత్ షాతో భేటీ అనంతరం జనసేనాని తన ట్విట్టర్ హ్యాండిల్ ద్వారా ఓ ట్వీట్ చేశారు. కేంద్ర హోంమంత్రితో అద్భుతమైన సమావేశం జరిగిందని పేర్కొన్నారు. పరస్పర చర్చలు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు నిర్మాణాత్మక, నిర్ణయాత్మక సుసంపన్నమైన భవిష్యత్తుకు నాంది పలుకుతాయన్నారు.

## కలహాలు మాని..

# కాంగ్రెస్‌ను గెలిపిద్దాం

**కోమటిరెడ్డి నివాసంలో కాంగ్రెస్ సీనియర్ల సమావేశం.. పార్టీ చేరికలపై చర్చ**



- మా కార్యాచరణ చెబితే కేసీఆర్ ఇప్పుడే ప్రగతి భవన్ ఖాళీ చేస్తారు: కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- కాంగ్రెస్ పార్టీ నేతలమంతా ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్న ఎంపీ
- ఓట్ల కోసమే దళిత బంధు పథకాన్ని తీసుకు వచ్చారని ఆరోపణ
- తలసాని నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరిక
- కేసీఆర్‌కు దమ్ముంటే బీసీని సీఎం చేయాలి

హైదరాబాద్(శుభ తెలంగాణ): కలహాలు మాని కలిసి పనిచేద్దాం.. కర్ణాటకలో మాదిరిగా తెలంగాణలో కూడా కాం గ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొ ద్దామని కాంగ్రెస్ నేతలు నిర్ణయించారు. బుధవా రం హైదరాబాద్ లోని ఎంపీ కోమటిరెడ్డి వెంక టరెడ్డి ఇంట్లో కాంగ్రెస్ ముఖ్యనేతల సమావేశం జరిగింది. కాంగ్రెస్ పార్టీ కార్యాచరణను ఇప్పుడే పూర్తిగా చెబితే ముఖ్యమం త్రి కేసీఆర్ నాలుగు నెలల తర్వాత ఖాళీ చేసే ప్రగతి భవన్‌ను ఈ రోజే ఖాళీ చేస్తారని ఆ పార్టీ నేత, భువనగిరి లోక్ సభ సభ్యుడు కోమటిరెడ్డి వెం కటరెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆయన నివాసంలో భేటీ అయ్యారు. ఈ సమావేశానికి మాణిక్ రావు ఠాక్రే, రేవంత్ రెడ్డి, మల్లు భట్టివి క్రమార్క, జూపల్లి కృష్ణారావు తదితరులు హాజరయ్యారు.

ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విడతల వారీగా బస్సు యాత్ర చేయాలని, జిల్లాల వారీగా బహిరంగ సభలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ నేతలమంతా ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఏ నిర్ణయమైనా ఇక పీఏసీలో చర్చించాలన్నారు. విడతల వారీగా బస్సు యాత్రను చేపడతామన్నారు. జిల్లాల్లో భారీ సభలు నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. తమ నేతలలో చిన్న చిన్న విభేదాలు ఉన్నప్పటికీ వాటిని పక్కన పెట్టి ముందుకు సాగుతామన్నారు.

వివరాలు 2లో..



## మరో రెండుమూడు రోజులు భారీ వర్షాలు, అధికారులకు కేటీఆర్ ఆదేశాలు

- భారీ వర్షం నేపథ్యంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చూడాలని ఆదేశాలు
- అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచన
- లోతట్టు ప్రాంతాల్లో డీవాటరింగ్ పంపులు ఏర్పాటు చేశామన్న అధికారులు

వివరాలు 2లో..

## నేడు ప్రతిపక్ష కూటమి తొలి భేటీ!

మల్లికార్జున్ ఖర్గే ఛాంబర్‌లో జరగనున్న సమావేశం

పార్లమెంట్‌లో చేపట్టాల్సిన అంశాలపై చర్చించేందుకు సమావేశం

జులై 20 నుండి ఆగస్ట్11 వరకు పార్లమెంట్ సమావేశాలు




హైదరాబాద్(శుభ తెలంగాణ): పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ఉమ్మడి వ్యూహాన్ని రూపొందించేందుకు ప్రతిపక్ష కూటమి (I-N-D-I-A) భారత తొలి సమావేశం గురువారం జరగనుంది. రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఉన్న మల్లికార్జున్ ఖర్గే ఛాంబర్‌లో ఈ సమావేశం జరగనుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వర్షాకాల సమావేశాల నేపథ్యంలో మొదటి రోజు నుండి పార్లమెంట్‌లో చేపట్టాల్సిన అంశాలపై చర్చించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు

వివరాలు 2లో..

## యూపీఏలో ఉండే వాళ్లంతా దేశద్రోహులే



హైదరాబాద్(శుభ తెలంగాణ): యూపీఏ పార్టీల సమూహంలో ఉండే వాళ్లంతా దేశద్రోహులేనని దుబ్బాక బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. యూపీఏకు పేరు బదులు ఇండియా అనే పేరు పెట్టుకుని ముందుకు వస్తున్నారని, ఇండియా అని పేరు పెట్టుకున్న.. ఈస్ట్ ఇండియా కంపెనీ అని పేరు పెట్టుకున్న మళ్లీ గెలిచేదినరేంద్ర మోడీ

వివరాలు 2లో..

# ముసురు పట్టిన హైదరాబాద్..



హైదరాబాద్(శుభ తెలంగాణ): : హైదరాబాద్‌లో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. రెండు రోజులుగా హైదరాబాద్ లో ముసురుపట్టింది. బేగంబజార్, కోఠి, సుల్తాన్?బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్?బాగ్, లిబర్టీ, నారాయణగూడ, హిమాయత్‌నగర్, లక్డీకపూల్, బంజారాహిల్స్, కూకట్ పల్లి వంటి అనేక ప్రాంతాల్లో జులై 18వ తేదీ నుంచి వాన పడుతోంది. ఎడతెరిపిలేని వర్షాల వల్ల ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యధికంగా టోలిచౌకి లో 1.9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. మియాపూర్ లో 1.5 సెంటీమీటర్లు, జూబ్లీ హిల్స్,బంజారా హిల్స్,హైదర్ నగర్ లో 1.6 సెంటీమీటర్ల వర్షం పడింది. లంగర్ హౌజ్,షేక్ పెట్, మదాపూర్ లో 1.5 సెంటీమీటర్ల వాన కురిసింది. జీడిమెట్ల, అల్వాల్ లో 1.4 సెంటీమీటర్లు, బాలానగర్ ,విజయ నగర్ లో

వివరాలు 2లో..

## బీసీలందరినీ ఏకం చేసి కాంగ్రెస్ అంతు చూస్తాం

బీసీ కులాలను కాంగ్రెస్ నేతలు కించపరుస్తున్నారన్న తలసాని

తాము తెగిస్తే దేనికీ భయపడమని వ్యాఖ్య



హైదరాబాద్(శుభ తెలంగాణ): బీసీ కులాలను కించ పరుస్తూ కాంగ్రెస్ నేతలు మాట్లాడు తున్నారని మంత్రి తలసా ని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

వివరాలు 2లో..

## దళితబంధు బీఆర్ఎస్ బంధుగా మారింది...

**ఉచిత విద్యుత్‌పై బీఆర్ఎస్, కాంగ్రెస్ వి డ్రామాలు..**



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఎన్నికల ముందు తాయిలా లు ప్రకటిస్తున్న కేసీఆర్‌కు.. తొమ్మిదేళ్ల పాలనలో పేద ప్రజలు గుర్తుకు రాలేదా అని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. 20 వేల మంది కౌలు రైతులను బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకుంటలేదని నిలదీశారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు చిల్లిగవ్వ కూడా నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. దళిత బంధు బిఆర్ఎస్ పార్టీ బంధుగా మారిందని ఆరోపించారు. దళితులకు ఇచ్చిన

వివరాలు 2లో..

# నేటి నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

- నిన్న అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వం
- పార్లమెంట్ సెషన్ కు సంబంధించిన అంశాలపై చర్చకు అవకాశం
- నిరసనలతో హోరెత్తిన గత సెషన్

వివరాలు 2లో..



## ఈ నెల 27న 14వ విడత పీఎం కిసాన్ నిధుల విడుదల

- ఒక్కో విడతకు రూ.2000 పెట్టుబడి సాయం
- ఆధార్, ఎన్పీసీఐ లింక్ అయిన బ్యాంకు ఖాతాలో జమ
- రాజస్థాన్ లో రైతులతో నిర్వహించే కార్యక్రమంలో నిధుల విడుదల

వివరాలు 2లో..



# కలహాలు మాని.. కాంగ్రెస్‌ను గెలిపిద్దాం

- మొదటి పేజీ తరువాయి

ఈ నెల 23న పొలిటికల్ అఫైర్స్ కమిటీ భేటీ జరగనుందన్నారు. ఈ నెల 30న ప్రియాంక సభలో మహిళా డిక్లరేషన్ ఉండనుందని తెలిపారు. కాంగ్రెస్ నేతలమంతా స్ట్రాటెజీ రోడ్డు మ్యాప్ తో ముందుకు వెళ్లాల్సిన అవసరముందన్నారు. వచ్చే పీఏసీ సమావేశంలో బస్సుయాత్రపై నిర్ణయం తీసుకుంటామన్నారు. అభిప్రాయభేదాలు ఉంటే మరిచిపోతామన్నారు. సీఎం కేసీఆర్ ఓట్ల కోసమే దళిత బంధు పథకాన్ని తీసుకు వచ్చారన్నారు. తాను లాగ్ బుక్ ను బయటపెట్టాక గానీ పలు ప్రాంతాల్లో 24 గంటల విద్యుత్ ఇవ్వడం లేదన్నారు. బీఆర్ఎస్ పేదల భూములు లాక్కుంటూ, మా కార్యకర్తలను ఇబ్బంది పెడుతోందని ధ్వజమెత్తారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను నియంత పాలన నుండి విముక్తి చేయడం కోసం కాంగ్రెస్ పని చేస్తోందన్నారు. కేసీఆర్ కు దమ్ము, ధైర్యం ఉంటే తన తదుపరి కేటీఆర్ కాకుండా.. బీసీ నేతకు ముఖ్యమంత్రి పదవి ఇస్తారా? అన్నది చెప్పాలని ప్రశ్నించారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ గ్రాఫ్ బాగా పెరిగిందన్నారు. తమ కార్యాచరణను ఇప్పుడే ప్రకటిస్తే కేసీఆర్ ఇప్పుడే ఫాంహౌజ్ కు పారిపోతాడని ఎద్దేవా చేశారు. పీఏసీలో చర్చించిన తర్వాత బస్సు యాత్ర కార్యాచరణను ప్రకటిస్తామన్నారు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి. తెలంగాణ కాంగ్రెస్ నేతలంతా ఐక్యంగా ఉన్నామని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. చిన్న చిన్న భేదాభిప్రాయాలు ఉన్నా..వాటన్నింటిని మర్చిపోవాలన్నారు.ధరణి పేరు బీఆర్ఎస్ ప్రభుత్వం భూములు లాక్కుందని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు. రూ. లక్ష రుణమాఫి చేస్తానని మోసం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియా, లాండ్ మాఫియా చేస్తూ కోట్లు వెనకేసుకున్నారని విమర్శించారు. త్వరలో ఎన్నికలు రాబోతున్నాయనే..కేసీఆర్ బీసీ రుణాలను ప్రకటించారని చెప్పారు. నియోజకవర్గంలో 50 మందికి బీసీ రుణాలను అందిస్తున్నారని ఎద్దేవా చేశారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బీసీలను తిట్టలేదని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డిని తిట్టిన వారినే ఆయన విమర్శించారని..కానీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్..బీసీలను తిట్టినట్లుగా ప్రజలను తప్పుదోవపట్టిస్తు న్నారని మండిపడ్డారు. కేసీఆర్ కు దమ్ముంటే బీసీని సీఎం చేయాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని..అందుకే దళితుడైన మల్లికార్జున ఖర్గేను అధ్యక్షుడిని చేసిందని గుర్తు చేశారు. అలాగే ఉమ్మడి రాష్ట్రంలో డీ శ్రీనివాస్ ను పీసీసీ అధ్యక్షుడిని చేసిందన్నారు.

# బీసీలందరినీ ఏకం చేసి కాంగ్రెస్ అంతు చూస్తాం

- మొదటి పేజీ తరువాయి

బీసీలను చులకన చేస్తే ఊరుకో బోమని అన్నారు. బీసీ నేతల పై వ్యక్తిగత దాడులు చేయడం సరికాదని చెప్పారు. బీసీ నేత లపై బాడీ షేమింగ్ కు కూడా పాల్పడుతున్నారని విమర్శిం చా రు. తాము తెగిస్తే దేనికీ భయపడమని అన్నారు. రాబోయే రోజుల్లో తామంటే ఏమిటో చూపిస్తామని తెలిపారు. పద్ధతిగా ఉండా లనే తాము ఇన్నాళ్లు మౌనంగా ఉన్నామని చెప్పారు. అన్ని బీసీ కులాలని పిలిపించి మాట్లాడుతామని తెలిపారు. బీసీ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే లబ్ధి కలుగుతుం దని మీరు భావిస్తే అది మీ ఖర్మ అని తలసాని చెప్పారు. బీసీల సమస్యలన్నీ తమకు తెలుసని అన్నారు. త్వం లోనే హైదరాబాద్ లో బీసీలతో భారీ బహిరం గసభను నిర్వ హిస్తామని చెప్పారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు కళ్లు తెర వాలని... లేకపోతే ఆ పార్టీ భూస్థాపితం అవుతుందని అన్నా రు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీలందరినీ ఏకం చేసి కాంగ్రెస్ అంతు చూస్తామని హెచ్చరించారు.

# దళితబంధు బీఆర్ఎస్ బంధుగా మారింది...

- మొదటి పేజీ తరువాయి

అసైన్డ్ భూములను బిఆర్ఎస్ నేతలు లాక్కుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలో నిర్వహించిన బహుజన రాజ్యాధికార యాత్రలో అర్.ఎస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరాపై బిఅర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని ఆర్ఎస్ ప్రవీణ్ కమార్ మండిపడ్డారు. రైతులకు ఉచిత విద్యుత్ తో పాటు పనిముట్లు, ఎరువులు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రూ. లక్ష రుణమాఫీ వెంటనే చేయాలన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ దొరల పాలన సాగిస్తున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బీఎస్పీ ఒంటరిగా పోటీ చేస్తుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. ఏ పార్టీతో పొత్తులు పెట్టుకోమని తెలిపారు. బీసీలకు 60 నుండి 70 సీట్లు ఇచ్చే ఏకైక పార్టీ బీఎస్పీ పార్టీ అని చెప్పారు. బహుజనులకు రాజ్యధికారం కావాలంటే బీఎస్పీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

# కాళేశ్వరం విస్తరణకు పక్కాప్రణాళిక.. ప్యాకేజీల వారీగా పనులు



హైదరాబాద్, : సాగునీటి రంగంలో అద్భుతాలు సృష్టించి గోదావరి ప్రవాహ దిశనుమార్చిన కాళేశ్వరం ఉత్తరతెలంగాణ జీవధారగా భాసిల్లుతోంది. అయితే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాల్లో భాగంగా ప్రధాన ఎత్తిపోతల పథకాల నిర్మాణాలను ప్రభుత్వం పూర్తి చేసి లక్షల ఎకరాలకు సాగు నీరందిస్తున్నప్పటికీ ఇంకా ప్రాజెక్టు విస్తీర్ణం పెంచి ఏనాడు సాగు నీటిని నోచుకోని ప్రాంతాలకు నీరందించాలనే లక్ష్యంతో ప్యాకేజీల వారీగా పనులు కొనసాగుతున్నాయి. ప్రధానంగా 7వ లింకు నుంచి 22వ ప్యాకేజీ వరకు పనులను పూర్తి చేసి ప్రస్తుత వర్షాకాలంలోనే నీటిని నిల్వచేసేందుకు పనుల్లో ప్రభుత్వం వేగం పెంచింది. ఇందులో భాగంగా కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లోని 56 వేల ఎకరాలకు సాగునీరందించేందుకు రూ. 1446కోట్ల 48 లక్షల వ్యయంతో కాళేశ్వరం 7వ లింకు 22వ ప్యాకేజీ పనులు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు రూ. 439కోట్ల 69 లక్షల విలువైన పనులు జరిగినట్లు అధికారిక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అలాగే ఈ ప్రాజెక్టు రీ ఇంజనీరింగ్‌తో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మరో 44 వేల ఎకరాలకు సాగునీరందించేందుకు సాగునీటి పారుదలశాఖ పనులు ప్రారంభిస్తోంది. దీంతో ఈ నియోజకవర్గానికి లక్ష ఎకరాల సాగునీరు అందించే అవకాశాలను నీటి పారుదల శాఖ కల్పించింది.ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రస్తుత వర్షాకాలంలోనే రిజర్వాయర్లు నిర్మించి నీటిని నిల్వచేసేందుకు ప్రభుత్వం కృషిచేస్తోంది. ఇందులో భాగంగా కామారెడ్డి, ఎల్లారెడ్డి, మెదక్, దుబ్బాక, బాన్సువాడల్లో ప్యాకేజీ 22 కింద చేపట్టిన జలాశయాల నిర్మాణాలు దాదాపుగా పూర్తి కావస్తున్నాయి. ఈ జలాశయాలతో మరో లక్ష ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశాలను ప్రభుత్వం అంచనా వేస్తోంది. 7వ లింకులో భాగంగానే 20,21,21ఏ కింద కొండెం చెరువు, మంచిప్పచెరువులను అనుసంధానం చేసి రిజర్వాయర్ నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు ఇచ్చిపనుల్లో వేగంపెంచింది. కాళేశ్వరం నిర్మాణం తో తెలంగాణ సాగునీటి రంగంలో సృష్టించిన అద్భుతం ద్విగుణీకృతం కాగా ప్రస్తుతం ప్రాజెక్టు విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచి ఉత్తర తెలంగాణలోని ప్రతి ఎకరాకు నీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్లుతోంది.

అలాగే కేశవాపూర్ జలాశయాన్ని పూర్తి చేసి హైదరాబాద్ కు సాగునీటి సౌకర్యాన్ని మెరుగుపర్చడంతో పాటుగా అవసరమైతే దక్షిణ తెలంగాణకు నీటివనరులను సమకూర్చేందుకు కాళేశ్వరం సిద్ధమవుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టి స్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా గుర్తింపు పొంది 13 జిల్లాల నుంచి 500 కిలోమీటర్ల వరకు ప్రయాణించి 7లింకులు 28 ప్యాకేజీలుగా విభజింపబడి 1800 కి.మీ నెట్ వర్క్ తో విస్తరించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం 169 టీఎంసీల సాగునీటికోసం, 30 టీఎంసీల తాగునీటికి, 16 టీఎంసీల పారిశ్రామిక అవసరాలతో పాటు గ్రామీణ ప్రాంతాల తాగునీటి అవసరాలు తీరుస్తోంది. అయితే ప్యాకేజీల్లో విభజించిన కొద్ది పాటి పనులను కూడా పూర్తి చేసి తెలంగాణ జీవధారగా భవిష్యత్ అవసరాలను కూడా తీర్చేందుకు సిద్ధమతోంది.

# తాటి చెట్లకు నెంబరింగ్.. కొత్త పంచాయతీల్లో కల్లు దుకాణాల లైసెన్సులు: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, : రాష్ట్రవ్యాప్తంగా తాటి, ఈత, ఖర్జూర, గిరుక తాటి చెట్లకు నెంబరింగ్‌ను వేయాలని ఆబ్కారీ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆదేశించారు. ఆయా చెట్లను నరికివేసే వారిపై కనీసం 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, జరిమానా విధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కల్లు దుకాణాలను మంజూరీ చేసి టీసీఎస్, టీఎఫ్‌టీ లైసెన్సులను జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. టీఎఫ్‌టీ లైసెన్సులను మెజారిటీ సభ్యుల అంగీకారంతో టీసీఎస్‌లుగా మార్చుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. కల్లు దుకాణాల తరలింపు, రద్దు చేసిన కల్లు దుకాణాల పునరుద్దరణను క్షేత్రస్థాయిలో డీసీ పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలన్నారు. తాటి చెట్లు ఎక్కే అధునాతన సేఫ్టీ యంత్రాలను అందించాలని నిర్ణయించినట్లు చెప్పారు. తెలంగాణకు హరిత హారంలో భాగంగా ప్రభుత్వ భూముల్లో తాటి, ఈత, గిరక తాటి, ఖర్జూర చెట్లను పెంచాలన్నారు. ఆబ్కారీ శాఖపై బుధవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్, డైరెక్టర్ ఫారూఖీ, అదనపు కమిషనర్ అజయ్‌కుమార్, జాయింట్ కమిషనర్లు కెఏబి శాస్త్రి, ఖురేషీ, సురేష్‌రాథోడ్, డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్, సహాయ కమిషనర్లు చంద్రయ్యగౌడ్, శ్రీనివాస్, అనిల్‌కుమార్‌రెడ్డి, ఈఎస్‌లు



సత్యనారాయణ, అరుణ్‌కుమార్, విజయభాస్కర్, విజయ్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రతిపక్ష కూటమి తొలి భేటీ!

- మొదటి పేజీ తరువాయి

చేస్తున్నట్లు ప్రతిపక్ష నేత ఒకరు తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20వ తేదీన ప్రారంభమై ఆగస్ట్ 11న ముగుస్తాయి. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పార్లమెంటులో లేవనెత్తాల్సిన అంశాలపై సమన్వయంతో వ్యవహరించాలని బెంగళూరులో జరిగిన సమావేశంలో ప్రతిపక్ష పార్టీలు నిర్ణయించాయి. 26 పార్టీల %×-చీ-ణ-×-ూ% కి లోక్ సభలో 150 మంది ఎంపీల మద్దతు ఉండగా, ఎన్డీయేకు 330 మంది ఎంపీల మద్దతు ఉంది.

# ఈ నెల 27న 14వ విడత పీఎం కిసాన్ నిధుల విడుదల

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్ యోజన) 14వ విడత నిధులు వచ్చే వారం కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. ఈ పథకం కింద అర్హులైన రైతులకు ఒక్కో విడతకు రూ.2000 కేంద్రం పెట్టుబడి సాయాన్ని అందిస్తోంది. ఏడాదికి మొత్తం మూడు విడతల్లో రూ.6000 పెట్టుబడి సాయాన్ని ఇస్తోంది. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 14వ విడత నిధులు.. ఆధార్, ఎన్పీసీఐ లింక్ అయిన బ్యాంకు ఖాతాలో జమ చేయబడతాయి. కాబట్టి మీ బ్యాంకు ఖాతాకు ఆధార్, ఎన్పీసీఐ లింక్ ఉందా? లేదా? చూసుకోండి. పీఎం కిసాన్ స్కీమ్ అధికారిక ట్విట్టర్ హ్యాండిల్ ప్రకారం ఈ నెల 27న ప్రధాని మోదీ రాజస్థాన్ లో రైతులతో నిర్వహించే కార్యక్రమంలో నిధులను విడుదల చేయనున్నారు.

# నేటి నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల రేపు (గురువారం) ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలకు సంబంధించి పలు అంశాలపై చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం బుధవారం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఉభయ సభల సమావేశాలకు ముందు అఖిల పక్షం సమావేశం కావడం ఆనవాయితీగా వస్తోంది. ప్రధానమంత్రి, కేంద్ర సీనియర్ మంత్రులు, వివిధ పార్టీల పార్లమెంటరీ పక్ష నేతలు ఈ సమావేశానికి హాజరవుతుంటారు. ఇక రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ మంగళవారమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. కానీ, చాలా పార్టీల నాయకులు అందుబాటులో లేకపోవడంతో అది ఈ రోజుకు వాయిదా పడింది. అఖిల పక్ష భేటీ గురించి చర్చించేందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తన కేబినెట్ సహచరులు ప్రహ్లాద్ జోషి, పీయూష్ గోయల్‌తో నిన్న సమావేశమయ్యారు.

కాగా, ఈ ఏడాది చివర్లో తెలంగాణ సహా పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో బీజేపీ, ప్రతిపక్ష పార్టీలు పరస్పరం దాడులకు దిగడంతో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు రసవత్తరంగా మారనున్నాయి. కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు ధరల పెరుగుదల, దర్యాప్తు సంస్థల దుర్వినియోగం వంటి సమస్యలతో పాటు మణిపూర్ సంక్షోభంపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని చూస్తున్నాయి. గత సెషన్ కూడా తరచూ విపక్షాల నిరసనలతో హోరెత్తింది.

# యూపీఏలో ఉండే వాళ్లంతా దేశద్రోహులే

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. భారత్ వర్సెస్ ఇండియా అనే రీతిలో 2024 ఎన్నికలు జరుగుతాయని, అందులో గెలిచేది భారతేనన్నారు రఘునందన్ . వచ్చే ఎన్నికల్లో మోడీ ప్రభుత్వం 400సీట్లతో అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గం గజ్వేల్ లో హిందువులపై దాడి జరగడం సిగ్గుచేటన్నారు రఘునందన్. హిందూ ముస్లిం గొడవలో గాయాల పాలైన వారిని పరామర్శించడానికి వెళ్తున్న తనని అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ హల్లర్లలో అలసట వహించిన పోలీసు అధికారుల పైన తక్షణమే సస్పెండ్ చేయాలని రఘనందన్ డిమాండ్ చేశారు.

# ముసురు పట్టిన హైదరాబాద్..

హైదరాబాద్‌లో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. రెండు రోజులుగా హైదరాబాద్ లో ముసురుపట్టింది. బేగంబజార్, కోఠి, సుల్తాన్?బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్?బాగ్, లిబర్టీ, నారాయణగూడ, హిమాయత్‌నగర్, లక్డీకపూల్, బంజారాహిల్స్, కూకట్ పల్లి వంటి అనేక ప్రాంతాల్లో జులై 18వ తేదీ నుంచి వాన పడుతోంది. ఎడతెరిపిలేని వర్షాల వల్ల ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యధికంగా టోలిచౌకి లో 1.9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. మియాపూర్ లో 1.5 సెంటీమీటర్లు, జూబ్లీ హిల్స్,బంజారా హిల్స్,హైదర్ నగర్ లో 1.6 సెంటీమీటర్ల వర్షం పడింది. లంగర్ హౌజ్,షేక్ పెట్, మదాపూర్ లో 1.5 సెంటీమీటర్ల వాన కురిసింది. జీడిమెట్ల, అల్వాల్ లో 1.4 సెంటీమీటర్లు, బాలానగర్ ,విజయ నగర్ లో 1.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. కుండపోత వర్షానికి హైదరాబాద్ లోని డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయి. దీంతో జీహెచ్ఎంసీకి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. జులై 19వ తేదీ ఉదయం నుంచి సాయంత్రం వరకు 200 లకు పైగా ఫిర్యాదులు వచ్చాయి. డ్రైనేజీలపై పెద్ద ఎత్తున వాటర్ బోర్డ్ కు చేశారు ప్రజలు.

## మరో రెండుమూడు రోజులు భారీ వర్షాలు, అధికారులకు కేటీఆర్ ఆదేశాలు

హైదరాబాద్ : హైదరాబాద్ లో భారీ వర్షం నేపథ్యంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చూడాలని, ఇందుకోసం అన్ని చర్యలు తీసుకోవాలని పురపాలక శాఖ ఉన్నతాధికారులకు మంత్రి కేటీఆర్ ఆదేశాలు జారీ చేశారు. రానున్న రెండు మూడు రోజుల్లోను నగరంలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని, అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి కేటీఆర్ నానక్‌రామ్‌గూడలోని కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. జలమండలి, విద్యుత్ శాఖ, రెవెన్యూ యంత్రాంగం, ట్రాఫిక్ పోలీసు వంటి విభాగాలు నిత్యం సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వరదల్లో ప్రాణనష్టం కూడదని ఆదేశించారు.

జీహెచ్ఎంసీ వర్షాకాల ప్రణాళికలో భాగంగా భారీ వర్షాలను కూడా ఎదుర్కొనేందుకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు కేటీఆర్ కు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో డీవాటరింగ్ పంపులు ఏర్పాటు చేయడంతో పాటు సిబ్బందిని మోహరించినట్లు చెప్పారు.

## యువగళం పాదయాత్ర విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు - కొండపి ఎమ్మెల్యే స్వామి



**పొన్నలూరు జూలై19 శుభ తెలంగాణ :** గత రెండు రోజులుగా కొండపి నియోజకవర్గం పొన్నలూరు మండలంలో జరిగిన యువగళం పాదయాత్ర విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కొండపి నియోజకవర్గ శాసనసభ్యులు డా. డోల శ్రీ బాల వీరంజనేయ స్వామి ధన్యవాదాలు తెలిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన కృషి ఎనలేనిదన్నారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కష్టపడ్డారని, తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్యంగా యువత మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారన్నారు. ఈ సందర్భంగా యువగళం పాదయాత్ర విజయవంతం లో పోలీసులు, మీడియా సహకారం అభినందనీయమన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు తోపాటు అన్ని గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌కు నూతన SI గా పి సురేష్ బాధ్యతలు చేపట్టారు.



**శుభ తెలంగాణ :**2021 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు పైడి రాంబాబు ఇక్కడ విధులు నిర్వహించారు. 2009వ బ్యాచ్‌కు చెందిన పి సురేష్ తాడికొండ నియోజకవర్గంలోని ఫిరంగిపురం,నకిరేకల్ మండలాల్లోని స్టేషన్లలో ఎస్ఐగా విధులు

## ఏసిబి వలకు చిక్కిన ఎస్.ఐ కడలి దీపిక



**మార్కాపురం జూలై19 శుభ తెలంగాణ :**కొనకనమిట్ల ఎస్.ఐ గా విధులు నిర్వహిస్తున్న కడలి దీపిక, కానిస్టేబుల్ నరసింహులు లంచం తీసుకుంటుండగా ఒంగోలు ఏసీబి అధికారులు పట్టుకున్నారు. ఓ ఘర్షణ కేసులో ఎఫ్.ఐ.ఆర్ నుంచి పేర్లు తొలగించేందుకు రూ.65 వేలు డిమాండ్ చేసినట్లు, ఆఖరికి రూ.45 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమచారం. ఈ మేరకు బాధితులు ఒంగోలు ఏసీబి అధికారులను ఆశ్రయించారు. బుధవారం కానిస్టేబుల్ నరసింహులు లంచం తీసుకుంటుండగా ఒంగోలు ఏసీబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## ఏలూరు గ్రామంలో పవన్ కళ్యాణ్ అభిమాని చౌటుపల్లి పవన్ కళ్యాణ్ పార్దేవదేహానికి పూలమాలవేసి

ఘనంగా నివాళులర్పించిన జనసేన నాయకులు తోటరాజ రమేష్ పలువురు నివాళులర్పించారు




**చిలకలూరిపేట మండలం, శుభ తెలంగాణ :**ఏలూరు గ్రామంలోని జనసేన పార్టీ వీర విధేయుడు, పవన్ కళ్యాణ్ గారి అభిమానుడు చౌటుపల్లి పవన్ కళ్యాణ్ గారి అకాల మరణానికి చింతిస్తూ వారి పార్థివ దేహానికి వేసి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం మట్టి ఖర్చుల నిమిత్తం ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజ రమేష్ జనసేన పార్టీ తరపున 5000 రూపాయల ను వారి కుటుంబ సభ్యులకు అందించి జనసేన పార్టీ తరపున వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. సానుభూతి తెలియజేసిన వారిలో గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని,చిలకలూరిపేట మండల అధ్యక్షులు పతాన్ ఖాదర్ బాషా, చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు షేక్ మునీర్ హసన్ , పెద్ద ఫిలిప్, పెద్దబాబు, పెద్ద ఆశీర్వాదం, చిన్న ఆశీర్వాదం, మహేష్, మనీ, శ్రీరామ్ తదితరులు ఉన్నారు.



**శుభ తెలంగాణ** పట్టణము లోని %వామీ% పంక్షన్ హలులో జరుగుతున్న బోడపాటి కృష్ణారెడ్డి,కోమలి గార్ల కుమార్తె ప్రణీతరెడ్డి పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని ఆ చిన్నారిని ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు,గుంటూరు-కృష్ణ-యన్టీఆర్ జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ శ్రీ మర్రి రాజశేఖర్ గారు,శ్రీ సోమేపల్లి వెంకటసుబ్బయ్య గారు,కంజుల వీరారెడ్డి గారు, చల్లా యగ్నేశ్వరరెడ్డి గారు, జాలాది సుబ్బారావు గారు,%దీఎ%రెడ్డి గారు...వారికి సాదరస్వాగతం పలికిన మాజీ సర్పంచ్ కల్లి వెంకటరెడ్డి గారు, శేషిరెడ్డి గారు, అక్కిరెడ్డి గారు, శ్రీనివాసరెడ్డి గారు...

# అభివృద్ధి+సంక్షేమం= జగనన్న పాలన







**జగనన్న పాలనలో ఆంధ్రప్రదేశ్ లో తగ్గిన పేదరికం**

**40 ఇయర్స్ ఇండస్ట్రీ 14 ఏళ్ల ముఖ్యమంత్రి అనుభవమని చెప్పుకునే చంద్రబాబు సాధించలేనిది...**

**కేవలం నాలుగేళ్లలో మన జగనన్న చేసి చూపించారు%ా.**

**2016లో ఆంధ్రప్రదేశ్‌లో పేదలు 11.77%..**

**అదే 2021 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో పేదలు 6.06 శాతమే**

**ప్రపంచ స్థాయి ప్రశంసలు అందుకుంటున్న నాడు నేడు**

**శుభ తెలంగాణ :**జగనన్న అధికారంలోకి వచ్చాక%ా%ఆంధ్రప్రదేశ్‌లో నిరుపేదలు దాదాపుగా సగం వరకు తగ్గారు. అలాగే, ప్రజల జీవన ప్రమాణాలు గణనీయంగా పెరిగాయి. ఇది మేము చెప్పేది కాదు ఆంధ్రప్రదేశ్‌లో పేదరికం తగ్గుతోందని నీతి ఆయోగ్ నివేదిక వెల్లడించింది. 2016 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో 11.77 శాతం మంది ప్రజలు నిరుపేదలుండగా 2021 డిసెంబర్ నాటికి 6.06 శాతానికి తగ్గారు.

ఈ ప్రగతికి కారణం జగనన్న తీసుకొచ్చిన నవరత్నాల పథకాలే అని నీతి ఆయోగ్ నివేదికలో పేర్కొంది.

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న 2016 డిసెంబర్‌లో నీతి ఆయోగ్ వెల్లడించిన నివేదిక ప్రకారం మొత్తం జనాభాలో 10 శాతం కంటే తక్కువ పేదలున్న రాష్ట్రాల జాబితాలో ఆంధ్రప్రదేశ్ లేదు. విపక్షాలు రాజకీయ దురుద్దేశాలతో ఎంత బురద జల్లుతున్నా 'పేదరికంపైనే నా యుద్ధం.. పేదల సంక్షేమమే నా లక్ష్యం' అంటూ మన జగనన్న పేదరికాన్ని సమర్థంగా కట్టడి చేసి%ా% ఆ రాష్ట్రాల జాబితాలో చోటు దక్కేలా చేశారు%ా

అటు విద్యాసంస్కరణల్లో భాగంగా చేపట్టిన 'నాడు%--%నేడు' కార్యక్రమం ఇప్పుడు,ప్రపంచ స్థాయిలో ప్రశంసలు అందుకుంటోంది! న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో 'నాడు%--%నేడు' స్టాల్ ఏర్పాటు చేశారు. బాలికా విద్య, పాఠశాలల్లో మౌలిక వసతులు, డిజిటల్ బోధన పట్ల ఐక్యరాజ్య సమితి సంతోషం వ్యక్తం చేసింది. ప్రభుత్వ బడుల్లో చదువుతున్న 10 మంది విద్యార్థులను ఎంపిక చేసి.. సెప్టెంబర్ నెలలో జరిగే ఐక్యరాజ్య సమితి, ప్రపంచ బ్యాంకు సదస్సుకు పంపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. ఇది కదా అభివృద్ధి అంటే.. హ్యాట్సాప్ జగనన్న!

వ్యాసకర్త
పెదపాటి అమ్మాజీ, ఆంధ్రప్రదేశ్
ఎస్సీ ( మాల) కార్పొరేషన్ ఛైర్ పర్సన్








# పేట్-బషీరాబాద్ పోలీస్ సి.ఐ ప్రశాంత్ సేవలను అభినందించిన ఉన్నత పోలీస్ అధికారులు.





**పోలీస్ సిబ్బందికి వెన్నంటు ఉన్న సి.ఐ.ప్రశాంత్.**

**ఎన్నో కేసులను చేధించిన సి.ఐ మరియు ఎస్.ఐ.లు.పోలీస్ సిబ్బంది.**

**గత 4 నెలల్లో పలు కేసులను చేధించిన పోలీస్ సిబ్బంది.**

**సి.ఐ.ప్రశాంత్ సార్ తో సంతోషం వ్యక్తం పోలీస్ సిబ్బంది.**

**పేట్-బషీరాబాద్ జులై-20 శుభ తెలంగాణ :** పేట్-బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఎంతో మంది పోలీస్ ఉన్నత( సి.ఐ)అధికారులు మారినప్పటికీ వారివారి విధులను నిర్వహించుకుంటూ తమదైన శైలిలో పలు కేసులను చేధిస్తూ ప్రజల మధ్యలో ఎంతో మంది సి.ఐ లు ఈ పేట్-బషీరాబాద్ పోలీస్ స్టేషన్ నుండి బదిలీలుగా వెళ్లారు.ప్రస్తుతం ఉన్న సి.ఐ.ప్రశాంత్ తన ఉన్నత నైపుణ్యంతో తన సిబ్బందిని ఏకంచేస్తూ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా నిరంతరం సిబ్బందికి వెన్నంటు ఉంటూ ప్రజలల్లో చెతన్యం పెంచుతూ అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూస్తున్నారు సి.ఐ.ప్రశాంత్.తాను పేట్-బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లోవిధులు స్వీకరించినప్పటినుండి డీ.సీ.పీ.మరియుఏ.సి.పి.ఉన్నత అధికారులు నుండి మంచి ఫలితాలు పొందుతూ అందరి మదిని ఆకర్షించుకున్నారు.5 ఎస్.ఐ.లు మరియు స్టేషన్ లోని సిబ్బంది మనసుదోచుకొని అందరితో మమేకమై పోలీస్ స్టేషన్ పరిధిలోని నిరంతరం నిఘా నేత్రంతో పనిచేతు నేరాలను అరికట్టే దిశగా విధులు నిర్వహించిన పేట్-బషీరాబాద్ పోలీస్ స్టేషన్ సి.ఐ.ని బుధవారం నాడు ఉన్నత అధికారులు అభినందించి ప్రశంశ పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ తన సక్రమ విధులను గుర్తించి తనను గుర్తించిన పై అధికారులకు రుణపడి ఉంటానని నాపై పెట్టుకున్న నమ్మకాన్ని మమ్ముచేయకుండా తమ పోలీన్ స్టేషన్ పరిధిలోని ఇకపై ఎలాంటి నేరాలను జరగకుండా తాను ఇక్కడ ఉన్నన్ని రోజులు ప్రజలకు సేవచేసి ఒక్క అధికారిగా పనిచేస్తానని వారు హామీ ఇచ్చారు.

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు:-సి.ఐ.ప్రశాంత్.

ఇప్పటికే పోలీస్ స్టేషన్ ఆవరణలోని పచ్చని తోరణంలా ప్రతి చెట్టుని కాపాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితులు నీడకు ఉండాలనే ఆలోచనతో చక్కటి చెట్లకు ప్రాణం పోశారు ప్రస్తుత సి.ఐ ప్రశాంత్.పోలీస్ స్టేషన్ లోని వెళ్ళగానే ముందుగా పచ్చని చెట్లు దర్శనం ఇస్తాయి.కాస్త సేదతో కూర్చోవడానికి చెట్ల కింద నీడకూడ సహాయ పడుతుంది వీటన్నిటిని తన ఆధ్వర్యంలో వివిధ రకాల పచ్చని చెట్లను ఇప్పటివరకు చెట్లను ప్రాణం పోశారు సి.ఐ ప్రశాంత్ సార్. నిఘా నేత్రంతో గల్లీగల్లీ పర్యవేక్షణ. సి.ఐ ప్రశాంత్ విధులు నిర్వహించినప్పటినుడి పోలీస్ స్టేషన్ పరిధిలోపని ఎన్నో సీసీ కెమెరాలు అమర్చి తన కార్యాలయంలోనే నిరంతరం పర్యవేక్షణగా నేరాలను అరికట్టే దిశగా పోలీస్ సిబ్బంది పనిచేస్తుందని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి గల్లీగల్లీని పెట్రోలింగ్ సహకారంతో తమ సిబ్బంది పనిచేస్తుందని కొనియాడారు.ఉన్నత అధికారులు తమ విధి నిర్వహణ గుర్తించి తమకు ప్రశంశ పత్రాన్ని అందజేసినందుకు తమ పోలీస్ స్టేషన్ ఆధ్వరంలో అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని వారు అన్నారు.అధికారుల నమ్మకంతో తమ పోలీస్ సిబ్బంది ప్రజలకునాయకులకు.అందుబాటులో ఉంటూ నేరస్థులను అరికట్టే దిశగా ఉంటామని వారు తెలిపారు.

# కార్మిక సంక్షేమ - బీమా పథకాల పై అవగాహన సదస్సు

## భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ బాధ్యులు గౌడిచర్ల సత్యనారాయణ



**శుభ తెలంగాణ :**మద్దిరాల మండలం శాసనసభ్యులు డా. గాదరి కిశోర్ కుమార్ ఆదేశానుసారం...మద్దిరాల మండల కేంద్రంలో బి ఆర్.ఎస్ కె వి ఆధ్వర్యంలో ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ యూనియన్ సమావేశం ను ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక సంక్షేమ - బీమా పథకాల పై అవగాహన సదస్సు ను నిర్వహించిన భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ బాధ్యులు గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి యావత్ నియోజకవర్గం లో రవాణా రంగం మీద ఆధారపడి జీవిస్తున్న వేలాదిమంది అసంఘటిత కార్మిక రంగానికి చెందిన డ్రైవర్స్ సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన డ్రైవర్ ప్రమాదబీమా- 5 లక్షలు పథకం గురుంచి గ్రామ గ్రామములో అవగాహనా కల్పిస్తామని అన్నారు.మన ఎమ్మెల్యే డా" గాదరి కిశోర్ కుమార్ సహకారంతో నియోజక వర్గంలో 16,432 మంది డ్రైవర్స్ కి ఇన్సురెన్సు ప్రీమియం చెల్లించడం జరిగింది అన్నారు.ఈ బీమాను నియోజకవర్గంలో ఎమ్మెల్యే కిషోర్ రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎంతో మంది డ్రైవర్ కుటుంబాలకు అందజేసారని అన్నారు. ఈ భీమా రోడ్డు ప్రమాదంలో ఎవరైనా డ్రైవర్ ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు 5 లక్షల రూపాయలను అందజేయటం జరుగుతుందనిఅన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ వాలిడిటీ మరియు బ్యాడ్జి నెం ఉన్న ప్రతి ట్రాన్స్పోర్ట్ డ్రైవర్ కి వర్తిస్తుంది. ఆపదలో ఉన్న డ్రైవర్లకు వైద్య, ఆర్థిక సహాయ సహకారాలను అందిస్తూ ఆదుకుంటున్న గొప్ప నాయకుడు ఎమ్మెల్యే అన్నారు, కాబట్టి ప్రతి ఒక్క డ్రైవర్ విధిగా భావించి డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని వాహనాలను నడపాలని అన్నారు మద్దిరాల మండల కేంద్రంలో ఈ నెల 27వ తేదీన జరిగే ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ యూనియన్ సమావేశానికి అత్యధిక సంఖ్యలో ఆటో డ్రైవర్స్, ట్రాన్స్పోర్ట్ వెహికల్ డ్రైవర్స్ మరియు ట్రాక్టర్ యూనియన్ డ్రైవర్స్ పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మద్దిరాల మండల ఆటో యూనియన్ అధ్యక్షులు భూతం సతీష్, ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు మెంటబోయిన శ్రీశైలం, బొంకూరి శ్రీను, కుంభం మహేష్, గురువోజు శ్రీనివాస్, వంశీ, పోలేపాక రాజేష్, జె . శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజలకు అండగా.బీజేపీ

● బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాల్ నాయక్





**శుభ తెలంగాణ :** చింతపల్లి మండలం రోటిగడ్డ తండా నివాసి నేనావత్ అశోక్ కు గత ఏడు సంవత్సరాల నుండి పక్షవాతంతో బాధపడుతున్నా నేనవత్ అశోక్ స్థానిక కార్యకర్తల అభ్యర్థన మేరకు చింతపల్లి మండల బిజెపి నేతలు పరామర్శించి వారికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతవత్ లాలునాయక్ గారు నెల రోజుల పాటు మెడిసిన్ ఇచ్చారుఈ కార్యక్రమంలో చింతపల్లి మండల బీజేపీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్, పోలేపల్లి రాం నగర్ సర్పంచ్ కాసోజు బ్రహ్మచారి, కుర్మపల్లి సర్పంచ్ బొడ్డు శ్రీను, ఎంపీటీసీ ఎగిరిశెట్టి అనిత, బీజేపీ సీనియర్ నాయకులు దావా శ్రీనివాస్, ముడిగె వెంకటయ్య, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బాల్ జంగయ్య గౌడ్, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్ నాయక్ భాజపా ఎస్టీ సెల్ అసెంబ్లీ కన్వీనర్ నేనావత్, సుమన్ నాయక్ బీజేవైయం మండల అధ్యక్షులు వనం శేషు, స్థానిక బూత్ అధ్యక్షులు వంశీ, సాయి బాబా, మహేందర్, రవి, శ్రీకాంత్, నవీన్, గిరి, సేవా, హనుమ, స్థానిక ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# బృహత్ పల్లె ప్రకృతి వనానికి స్థల పరిశీలన..



**శుభ తెలంగాణ :**బృహత్ పల్లె ప్రకృతి వనానికి స్థలాన్ని పరిశీలించిన ఎంపీడీవో వివరాల్లోకి వెళితే కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని ధర్మారం గ్రామ పంచాయతీ పరిధిలో నూతన బృహత్ పల్లె ప్రకృతి వనము ఏర్పాటుకు స్థలాన్ని పిట్లం మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి బృహత్ పల్లె ప్రకృతి వనాల వలన ప్రకృతి చెట్లు అభివృద్ధి చెందుతాయి. వాతావరణం మంచి గాలిని అందిస్తుంది వర్షాలు సమృద్ధిగా కురవడానికి ఉపయోగపడతాయని ప్రజలకు మంచి పంటలు పండడానికి అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు ఏపీవో శివకుమార్, టి ఏ హకిం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో పారిశుద్ధ్య పనులు..



**శుభ తెలంగాణ :**పారిశుద్ధ్య పనులను ఏర్పాట్లు చేసి పనులు చేయించిన గ్రామ సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ వివరాలు కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని పరిశుద్ధ పనులు గత కొన్ని రోజులుగా పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో కారణంగా ఎక్కడికక్కడ పారిశుధ్య పనులు నిలిచిపోయాయి చెత్తలు పేరుకపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తే పరిశుద్ధ కార్మికులు అడ్డుకున్నారు. అయిన వారిని వారించి కూలీల చేత పరిశుద్ధ పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



**శుభ తెలంగాణ ::**గీసుగొండ మండల కేంద్రానికి చెందిన ఆడెపు భద్రమ్మ సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. అంత్యక్రియల సహాయార్థం అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్. పేగళ్లపాటి లక్ష్మీనారాయణ. రూపాయలు 5000 పంపగా గీసుకొండ గ్రామ సర్పంచ్. దౌడు బాబు చేతుల మీదుగా మంగళవారం మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. గీసుకొండ సోషల్ సర్వీస్ టీం సభ్యులు వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

# పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి సుడిగాలి పర్యటన

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం

**యువత కొరకే ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా**

**పార్టీని మరోసారి అధికారంలోకి తేవాలి**

**పెద్ద వంగరలో కుట్టు శిక్షణ కేంద్రం సందర్శన**

**మండల పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం**

**ఎర్రబెల్లి ట్రస్ట్ ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా సందర్శన**

**ఉచిత కరెంట్ మీద కాంగ్రెస్ వైఖరి పై మండిపాటు**

పెద్దవంగర మండల **శుభ తెలంగాణ :** మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే, ఆ కుటుంబం, గ్రామం, రాష్ట్రం, దేశం బాగుపడుతుందని, అందుకే సీఎం కెసిఆర్ ఆశీస్సులతో ప్రభుత్వం, తాను కూడా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసమే పాటుపడుతున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం, పెద్ద వంగర మండలంలో మంత్రి ఎర్రబెల్లి శనివారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పెద్ద వంగర మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు. శిక్షణ పొందుతున్న మహిళలతో కొద్దిసేపు మాట్లాడారు. శిక్షణ ఎలా జరుగుతున్నది? తెలుసుకున్నారు. వారితో కలిసి ఫోటోలు దిగారు. ఆ తరువాత పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ముఖ్య నేతలతో సమావేశమై జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. అభివృద్ధి పనుల వేగం పెంచాలని చెప్పారు. అధికారులతో సమన్వయం చేసుకోవాలి అని సూచించారు. అలాగే అక్కడే ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను సందర్శించారు. యువతతో మాట్లాడారు. డ్రైవింగ్ మేళా కు స్పందన ఎలా ఉందంటూ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా మేళా జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించారు.

ఆయా చోట్ల వేర్వేరుగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా ఎదిగితే ఆ కుటుంబం సహా, దేశం బాగుపడుతుందన్నారు. సహజంగా మహిళల్లో పొదుపు, మదుపు, నిర్వహణ అద్భుతంగా ఉంటాయని చెప్పారు. అందుకే సిఎం కెసిఆర్ మహిళా సాధికారత మీద ప్రత్యేక దృష్టి సారించారన్నారు. పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా, స్త్రీ నిధి సంస్థ ద్వారా డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీ, వడ్డీలేని, బ్యాంకు లింకేజీ రుణాలు అందచేస్తున్నామన్నారు. మహిళల రికవరీ బాగుండటం వల్ల బ్యాంకులు కూడా ఎంత అడిగితే అంత మహిళలకు ఇస్తున్నారన్నారు. అలాగే, రాష్ట్రంలోనే మొదటిసారిగా పైలెట్ ప్రాజెక్టుగా పాలకుర్తి నియోజకవర్గంలో చేపట్టిన ఉచిత కుట్టు శిక్షణ, ఉచితంగా కుట్టు మిషన్‌ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. రూ.5 కోట్ల నిధులతో 3 వేల మందికి ఈ శిక్షణ ఇస్తున్నామని, ఈ విడత పూర్తి కాగానే, మిగతా 7 వేల మందికి ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా శిక్షణ ఇస్తామని, మిషన్లు కూడా పంపిణీ చేస్తామని చెప్పారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి వరంగల్ టెక్స్ టైల్ పార్క్ లో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. కనీసం 10వేల మంది అవసరం ఉందని, ఇప్పటికిప్పుడు శిక్షణ పూర్తి చేసుకున్న వాళ్ళ0దరికీ దాదాపు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి ఎర్రబెల్లి వివరించారు. ఇక ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను యువత, అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, ప్రమాదాలకు తావు లేని విధంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి మంత్రి యువతకు ఉద్బోధించారు. డ్రైవింగ్ ఈ మేళా ద్వారా అందరూ లబ్ది పొందాలనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు.

ఈ కార్యక్రమాల్లో మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు, యువత పాల్గొన్నారు.



# నేడు జాతీయ నులిపురుగుల దినోత్సవం.



**మహబూబాబాద్ శుభ తెలంగాణ :**గూడూరు మండలంలోని అన్ని గ్రామాలలో అంగన్వాడి సెంటర్లో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఒక సంవత్సరం పిల్లలనుండి 19 సంవత్సరాల పిల్లల వరకు అల్బెండజోలె మాత్రలు తప్పకుండా పిల్లలందరికీ వేయించాలని నులిపురుగుల నివారణ కొరకు తల్లిదండ్రులు తప్పకుండా పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపి తెలియని వారికి తెలియజేయాలని బుధవారం గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ మీటింగ్ లో డాక్టర్లు యమునా,రాంబాబు మాట్లాడుతూ గురువారం నుండి ప్రతి అంగన్వాడి సెంటర్లో, మరియు పాఠశాలలో కూడా నులిపురుగులు నివారణ కొరకు ఈ మాత్రలు వేయబడుతున్నది. కాబట్టి తల్లిదండ్రులు పిల్లల్ని తీసుకురావాల్సి ఉంటుందని అదేవిధంగా పిల్లలు ఆహారం తినబోయే ముందు పరిశుభ్రంగా సబ్బుతో చేతులను కడుకోవాలని వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటి చుట్టు ప్రక్కల ఎలాంటి మురికిగుంటలు, చెత్త చెదారం ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఈ మాత్రలనూ అన్నం తిన్నా తర్వాత వేసుకోవాలని డాక్టర్ యమునా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రోజా రాణి, ఐసిడిఎస్ సిడిపిఓ నిలోఫర్ఆజ్మీ, గూడూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి బీమా నాయక్, హెచ్ ఈ ఓ లోకేనాయక్ మరియు తదితర గ్రామ కార్యదర్శిలు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ సిబ్బందికి రైన్ కోర్ట్స్ పంచిన కార్పొరేటర్ యసారం మహేశ్వరి మహేష్.



**మేడిపల్లి, జులై 19 శుభ తెలంగాణ :** వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని నిరంతరం డివిజన్ ప్రజల పని కోసం శ్రమిస్తున్నా మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికుల కు పీర్జదిగుడా నగర పాలక సంస్థ 4 వ డివిజన్ కార్పొరేటర్ యసారం మహేశ్వరి మహేష్ రైన్ కోర్ట్స్ అందచేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ లోని వివిధ కాలనీ లో ఎండ అనక వాన అనక నిరంతరం కష్ట పడుతూ డివిజన్ ను శుభ్రంగా వుంచడం కృషి చేస్తున్న సిబ్బందికి తన డివిజన్ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేసారు వారికి వర్ష కాలం తీసుకోల్సిన జాగ్రత్తలు తీసుకుంటు సేవ చేయాలి అని కోరారు

# ఘనంగా శిగ ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు

● ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

● పార్టీ నాయకులు,వివిధ పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ



**ఇబ్రహీంపట్నం,జూలై19 శుభ తెలంగాణ :**ఆదిభట్ల మున్సిపాలిటీలోని కల్వకోల్ లక్ష్మీదేవమ్మ గార్డెన్ లో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు అయోధ్య కరసేవకులు శిగ ప్రభాకర్ గౌడ్ 50వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ హాజరైనారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన శిగ ప్రభాకర్ గౌడ్ చిన్ననాటి నుంచి ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా, అయోధ్య కర సేవకునిగా పనిచేసి బిజెపి పార్టీలో వివిధ స్థాయి పదవులు చేపట్టి, బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. శిగ ప్రభాకర్ గౌడ్ ను యువత ఆదర్శంగా తీసుకొని బి జె పి పార్టీలో చేరి , హిందువులు ఏకతాటిగా ఐక్యంగా ఉంటూ బిజెపి పార్టీ కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్త అశోక్ గౌడ్, ఆదిభట్ల మున్సిపాలిటీ కౌన్సిలర్ పొట్టి రాములు, భువనగిరి పార్లమెంటు కో కన్వీనర్ నారాయణ యాదవ్, ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు శిగ వీరస్వామి గౌడ్, డొంకని ఈశ్వర్ గౌడ్, కాకి పరమేష్ ముదిరాజ్, హరిదాస్ గౌడ్, కార్తీక్ గౌడ్, నారాయణ ముదిరాజ్, అశోక్ గౌడ్, లక్ష్మీపతి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, పాపయ్య గౌడ్, నరసింహ గౌడ్, విష్ణు గౌడ్, సతీష్ గౌడ్, మనోహర్ లాల్, రమాదేవి, శ్రీదేవి, జయశ్రీ, గణేష్ గౌడ్, నరసింహారెడ్డి, శివకుమార్, వినయ్, రాఘవేందర్, సంతోష్, శ్రీకాంత్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



- 600మంది కాంగ్రెస్ లో నుండి బీఆర్ఎస్ లో చేరికలు
- రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, జూలై 19 శుభ తెలంగాణ :**ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తుర్కయంజల్ మున్సిపాలిటీ పరిధిలోని రొక్కం సత్తిరెడ్డి గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రొక్కం భీమ్ రెడ్డి, కౌన్సిలర్లు రొక్కం అనిత చంద్రశేఖర్ రెడ్డి, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి, నరాని కవిత శేఖర్ గౌడ్, బొక్క రవీందర్, కొండ్రు మల్లేష్ కోఆప్షన్ సభ్యులు పోరెడ్డి నర్సింహా రెడ్డి, కాకుమాను మరియమ్మ చిన్నయ్య ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంటు రైతు బీమా రైతు బంధు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ కేసిఆర్ కిట్టు లాంటి పథకాలతో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత సీఎం కేసీఆర్ అని అన్నారు.రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధిని చూసి పలువురు నాయకులు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతున్నామని, నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటా తీసుకువెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నాయకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రైతుబంధు అధ్యక్షులు వంగేటి లక్ష్మరెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వెంకటరమణ రెడ్డి, కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కళ్యాణ్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు వేముల అమరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు వేముల స్వాతి, కీర్తన విజయానంద్ రెడ్డి, సంగీత మోహన్ గుప్తా, సిద్ధల జ్యోతి జంగయ్య, గుండా భాగ్యమ్మ ధనరాజ్, బిఆర్ఎస్ నాయకులు కందాడ లక్ష్మరెడ్డి, ముత్యం రెడ్డి,సంజీవ రెడ్డి, బాలదేవరెడ్డి, కొంతం యాది రెడ్డి, గుడ్ల రాజి రెడ్డి, కొండూరి వెంకటేష్, జెర్కొని రాజు, కొత్తకుర్మ కార్తీక్, నిట్టు జగదీశ్వర్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**ఇబ్రహీంపట్నం ,జూలై19 శుభ తెలంగాణ :** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంచాల మండలం మండల కార్యాలయం వద్ద గత 14 రోజులగా పంచాయతీ కార్మికుల చేస్తున్నటువంటి సమ్మెకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు నేనవత్ శ్రీనివాస్ నాయక్ ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా జంగయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు గ్రామాల్లో ఉదయమే గ్రామాల్లో ని విధులు అన్ని తిరుగుతూ ఎక్కడ చెత్త చెదారం ఉన్న మురికి ఉన్న విధులు ఊడ్చి మురికి ఎక్కడ ఉన్నా తొలగించి శుభ్రం చేసి గొప్ప కార్మికులు గ్రామ పంచాయతీ కార్మికులు అన్నారు కరోన లాక్ డౌన్ లో సైతం ప్రాణాలకు తెగించి మరి ప్రజలకు దగ్గర ఉండి ప్రజలకు సేవ చేసిన కార్మికులు నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వనికి కనిపించటం లేద గ్రామానికి ఎవ్వరైనా ప్రజా ప్రతినిధులు వస్తే ముందు ఉంది అన్ని పనులు చేయటానికి కార్మికులు కావాలి ఇప్పుడు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తే ప్రభుత్వం పట్టించు కోదా ఇదేనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీరు గ్రామ పంచాయతీ కార్మికులు అంటే అంత చులకన చాలి చాలని వేతనతో తాత ముత్తత ల నుండి గ్రామ పంచాయతీ కార్మికులుగా ఎట్టి చాకిరి చేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలి.ఫర్మేట్ చేయాలి ప్రభుత్వమే వేతనాలు ఇవ్వాలి అన్ని రకాల బెన్ ఫిట్స్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు .లేని పక్షంలో కార్మికుల తో కలసి ఉద్యమం వేగవంతం చేస్తాం అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో
మంచాల మండలం ఎస్టీ సెల్
మండలం అధ్యక్షుడు సపవట్ రామారావు నాయక్,ఇబ్రహీంపట్నం మండలం యువజన విభాగం అధ్యక్షుడు గోరెంకాల నందకుమార్ ముదిరాజ్ ,గ్రామ పంచాయతీ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి..

- ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, సర్పంచ్ కిరణ్ కుమార్ గౌడ్..



**అబ్దుల్లాపూర్మెట్, జులై 19 శుభ తెలంగాణ :**అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రం (జాతీయ రహదారి) చౌరస్తాలో బుధవారం శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ బుర్రరేఖ మహేందర్ గౌడ్, సర్పంచ్ చెరుకు కిరణ్ కుమార్ గౌడ్, ఇన్స్పెక్టర్ ఎల్లెంల మన్మోహన్ లు మేనేజింగ్ డైరెక్టర్ బండి ఉపేందర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అతి తక్కువ ఖర్చుతో గ్రామీణ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని అన్నారు. మా హాస్పిటల్ లో అన్ని రకమైన రోగాలకు ఆయా చికిత్సకు సంబంధించిన డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉంటారని మేనేజింగ్ డైరెక్టర్ బండి ఉపేంద్ర గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా, గోపీనాథ్ గాదే, స్థానిక మండల నాయకులు కొత్త కిషన్ గౌడ్, పూజారి చక్రవర్తి గౌడ్, బోడిగె రమాదేవి, తాటిపల్లి రమేష్ గౌడ్, మొగుళ్ల జీవన్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చెరుకు వెంకటేష్ గౌడ్, చెరుకు శివశంకర్ గౌడ్, మాచగోని మహేందర్ ముదిరాజ్, చెరుకు భాస్కర్ గౌడ్, నరసింహ, బోడిగె రాజు గౌడ్, నాగమల్లు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగుల సంక్షేమానికి కృషి..

- దివ్యాంగులతో ముఖాముఖి కార్యక్రమం..
- దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం బారాస..
- కార్యక్రమానికి హాజరైన 500 మంది దివ్యాంగులు..
- సమస్యల పరిష్కారంపై చర్చించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, దివ్యాంగులు, సంబంధిత అధికారులు



**ఎల్బీనగర్, జులై 19 శుభ తెలంగాణ :** దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం బారాస ప్రభుత్వమేనని, ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగుల సంక్షేమానికి మరింత కృషి చేస్తానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం దివ్యాంగులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో సంబంధిత ఉన్నత అధికారులు పోలీస్ శాఖతో కలిసి ఎమ్మెల్యే వారితో బుధవారం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. ఇటీవల 3016 ఉన్న దివ్యాంగుల పింఛన్ 4016 కు సీఎం కేసీఆర్ పెంచడం హర్షణీయమని ఆయన అన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం బారాస ప్రభుత్వం మేనని ఆయన అన్నారు. డబల్ బెడ్ రూమ్ లో దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించిందని తెలిపారు. అన్ని సంక్షేమ పథకాలలో దివ్యాంగులకు ప్రత్యేకంగా కోట కేటాయించడం జరిగిందన్నారు. అర్హులైన దివ్యాంగులు వినియోగించుకోవాలని సూచించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగులకు ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పలు పథకాలలో దివ్యాంగులకు ఇచ్చిన తరువాతనే మిగతా వారికి అందజేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. దళితుల్లో దివ్యాంగులైన వారు ఉంటే వెంటనే దళిత బంధు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. డబల్ బెడ్ రూమ్ కు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు తన దృష్టికి తీసుకొస్తే వారికి డబల్ బెడ్ రూమ్ వచ్చే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడతానని తెలిపారు. 2016 చట్టం ప్రకారం దివ్యాంగులకు రావలసిన న్యాయమైన కోటాను తన నియోజకవర్గ పరిధిలో అమలు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. సంక్షేమ పథకాలతో పాటు నామినేటెడ్ పోస్టుల్లో సైతం దివ్యాంగులకు అవకాశం కల్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. త్వరలో దివ్యాంగులు, సంబంధిత అధికారులతో కలిసి ఒకరోజు వర్క్ షాపు నిర్వహించేందుకు కృషి చేస్తానని, దివ్యాంగుల చట్టంపై కూడా అందరికీ అవగాహన కల్పించేందుకు సైతం కృషి చేస్తానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దివ్యాంగులకు హామీ ఇచ్చారు. దివ్యాంగుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు దివ్యాంగులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు రాజేశ్వర్ రెడ్డి, విక్రాంత్, రాజేష్, బలరాం, అశ్విని కుమారి, హయత్ నగర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ నిరంజన్, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు మద్దెల గంగారాం, చెరుకు నాగభూషణం, అందే రాంబాబు, నారా నాగేశ్వరరావు, పూల నాగరాజు, వంశరాజ్ రామచందర్, వేణు, కోటి, శ్రీనివాస్, విద్య, సుజాత, విజయ, స్వప్న, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అందరు ప్రజలకు అందుబాటులో ఉండాలి - ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్..

డివిజన్ వార్డ్ కార్యాలయాలలో మాన్సూన్ డిసాస్టర్ టీంని ప్రజలకు అందుబాటులో ఏర్పాటు..



**కుత్బుల్లాపూర్ జులై 19 శుభ తెలంగాణ :**వర్షాకాల సమస్యలపై పిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ నెం - 040 - 21111111..
గత మూడురోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపద్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్సిపల్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్, గాజులరామరం జంట సర్కిల్ ల అధికారులతో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో అధికారులు అందరూ సమన్వయ పరుచుకుంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేలా చూడాలని, ప్రతి డివిజన్ వార్డ్ కార్యాలయాలలో మాన్సూన్ డిసాస్టర్ టీం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఎప్పటికపుడు అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి విపత్తులు సంభవించిన ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని మాన్సూన్ డిసాస్టర్ టీంని ఆదేశించారు, ప్రతి కాలనీ, బస్తీలలో వరద నీరు నిల్వకుండా ఎప్పటికప్పుడు రోడ్లు, నాలలను శుభ్రపరచాలని, అసంపూర్తిగా మిగిలిఉన్న రోడ్డు పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ డెప్యూటీ కమిషనర్ మంగతయారు, ఈ.ఈ.లు కృష్ణ చైతన్య, గోవర్ధన్ గౌడ్, టౌన్ ప్లాన్నింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాకాల బ్రిడ్జిపై బారి గేట్లు, ప్రమాద హెచ్చరికలు.

తాసిల్దార్ అశోక్ కుమార్, ఎస్సై రాణా ప్రతాప్.



**మహబూబాబాద్ శుభ తెలంగాణ :**భారీ వర్షాలతో చెరువులు కుంటలు నిండిపోయి రోడ్లన్నీ జలమయం అవుతూ ప్రజలు ఇబ్బంది పడుతుంటే గూడూరు నుండి నెక్కొండ కు వెళ్లే పాకాల బ్రిడ్జి వంతెనకు నాలుగు ఫీట్ల దగ్గర్లో భారీగా వరద ప్రవాహం ప్రవహిస్తూ వస్తున్న కొద్ది బ్రిడ్జిపై వరద ఉధృతి ఎక్కువ అయ్యే అవకాశం ఉన్నందున గూడూరు మండల తాసిల్దార్ అశోక్ కుమార్, ఎస్సై రాణా ప్రతాప్ లు కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగింది.ప్రయాణికులకు ప్రమాదకరంగా మారిన ఈ వరద ఉధృతి ఎక్కువ అవుతున్న కొద్ది రహదారులకు మరియు గూడూరు మండల కేంద్రంలో అంగడి నిర్వహిస్తుండటంతో అంగడికి వచ్చే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తాసిల్దార్ అశోక్ కుమార్ బారిగేట్లు, ప్రమాద హెచ్చరికలు బోర్డులు పెట్టడం జరిగింది. తాసిల్దార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ గూడూరు మండల కేంద్రంలోకి చుట్టుపక్కల ప్రజలు వారి వారి పనులను త్వరగా ముగించుకొని వరద ఉధృతి ఎక్కువ కాకముందే వారి ఇళ్లలోకి వెళ్లాల్సిందిగా కోరడం జరిగింది. ఎవరైనా మండల కేంద్రం కు వస్తే వరదఉధృతి తగ్గలేని పరిస్థితిలో ఉంటే వరద ఉధ్ధృతి తగ్గిన తరువాత వారి ఇళ్లలోకి వెళ్లాల్సిందిగా కోరుతూ ఎలాంటి సాహసాలు చేయకూడదని రెవెన్యూ శాఖను సంప్రదించాలని ఆయన అన్నారు.



**కుత్బుల్లాపూర్ జూలై 19 శుభ తెలంగాణ :** గాంధీ భవన్ లో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు జగదీశ్వర్ రావు తో కలిసి ప్రెస్ మీట్ లో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి.

# బాధితులకు త్వరగా న్యాయం జరిగే విధంగా ప్రత్యేక చొరవ తీసుకుంటా...

ఎల్బీనగర్ ఏసీపీ గా బాధ్యతలు స్వీకరించిన జానకి రెడ్డి



**ఎల్బీనగర్, జులై 19 శుభ తెలంగాణ :** రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎల్బీనగర్ డివిజన్ ఏసీపీగా జానకి రెడ్డి బుధవారం ఏసీపీ శ్రీధర్ రెడ్డి నుంచి పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జానకి రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. బాధితులకు త్వరగా న్యాయం జరిగే విధంగా ప్రత్యేక చొరవ తీసుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డిని పోలీస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# వంగలపూడి అనితపై సూర్య దినపత్రికలో వచ్చిన అసభ్యకర వార్తను తీవ్రంగా ఖండిస్తున్నాం - దివి సౌభాగ్య



**శుభ తెలంగాణ :** తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు , పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే మరియు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనితపై సోమవారం సూర్య దినపత్రికలో వచ్చిన అసభ్యకర వార్తను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కందుకూరు నియోజకవర్గం తెలుగుమహిళా అధ్యక్షురాలు దివి సౌభాగ్య ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వంగలపూడి అనిత తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ , వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆడబిడ్డలకు ఏ ప్రాంతంలో అన్యాయం జరిగినా వారికి , వారి కుటుంబానికి అండగా నిలబడుతూ జగన్ ప్రభుత్వంపై పోరాటం చేస్తుంటే చూస్తూ ఓర్వలేని , సహించలేని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దిగజారి ప్రవర్తించిన తీరు దారుణమన్నారు. ప్రభుత్వంలో జరిగే లోపాలను ఎత్తిచూపిస్తూ ప్రజలపక్షాన నిలబడాల్సిన సూర్య దినపత్రిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మోచేతి నీళ్లుతాగుతూ మహిళలపై నీచమైన భాషలో వార్త ప్రచురించడాన్ని అభ్యంతరం వ్యక్తం చేశారు. వంగలపూడి అనిత రాజకీయాల్లోకి రాకముందు విద్యార్థిని , విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయురాలని అటువంటి మహిళను రాజకీయంగా ఇబ్బంది పెట్టాలనే దుర్మార్గపు ఆలోచనతో , మానసికంగా కృంగదీయాలనే తప్పుడు విధానంతో వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ చెప్పరాని భాషలో వార్తలు రాయడమంటే రాష్ట్రంలోని మహిళా సమాజాన్ని కించపరచడమేనని సౌభాగ్య ఆరోపించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న మహిళలపైన ఇటువంటి సంఘటన జరిగినా ఖండిస్తామన్నారు. సూర్య దినపత్రికలో వచ్చిన వార్తపై మహిళా కమీషన్ స్పందించి , సుమోటోగా స్వీకరించి సూర్య దినపత్రిక యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సౌభాగ్య డిమాండ్ చేశారు. సూర్య దినపత్రికపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు కందుకూరు నియోజకవర్గం తెలుగుమహిళా విభాగం తరపున పోరాటం ఉధృతం చేస్తామని సౌభాగ్య మీడియా సమావేశంలో వెల్లడించారు. మీడియా సమావేశంలో నెల్లూరు పార్లమెంటు తెలుగుమహిళా అధికార ప్రతినిధి బత్తిన ఆదెమ్మ , కందుకూరు పట్టణ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ , ఆర్గనైజింగ్ సెక్రెటరీ కంసాని మయూరి , క్రిస్టియన్ సెల్ అధికార ప్రతినిధి ఎండ్లూరి ఎస్తేరమ్మ , అత్తంటి శ్రీలక్ష్మి , రావి సరిత , ముప్పరాజు హారిక తొట్టెంపూడి అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమయానుగుణంగా బస్సులు నడపాలి

- ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**విద్యార్థులకు అనుగుణంగా బస్సులు నడపాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్,ఎఫ్.ఐ తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో డి పో సూపరింటెండెంట్ తిరుమల్ రావు కి వినతిపత్రం అందజేసినారు... ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. తొర్రూర్ డిపో పరిధిలోని చాలా గ్రామాలకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు..తొర్రూర్ డివిజన్ పరిధిలోని దాట్ల ,కర్కల,చిట్యాల ,పోచారం ,బొమ్మకల్ అరిపిరాల ,చిన్న వంగర ,రంగపురం ,పోచంపల్లి,చికటాయిపాలేం,అన్నారం ,ఊకల్ బస్సు సౌకర్యం విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు..కనీసం గ్రామలకు సౌకర్యం కల్పించకుండా డిపో అధికారులు కాలయాపన చేస్తున్నారు అన్నారు..చాలా గ్రామాలకు బస్సులు వెలుతున్న విద్యార్థుల సమయాగుణంగా నడవడం లేదు అన్నారు..బస్సు సౌకర్యం లేకపోవడం వలన విద్యార్థులు సైకిల్ పైన వస్తూ,తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు అన్నారు..మారుమూల ప్రాంతాల విద్యార్థులకు బస్సు సౌకర్యం లేకపోవడం వలన చదవు అందని ద్రాక్షగా ఉంటుంది అన్నారు.తక్షణమే అధికారులు స్పదించి,మారుమూల ప్రాంతాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని లేని యెడల డిపో ముట్టడిస్తాం అని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈదురు అజిత్ ,అమీర్ నాయకులు మహేష్,ప్రవీష్,ప్రకాశ్ ,వినయ్ పాల్గొన్నారు

# పశువుల పాక ధ్వంసం, మాకు న్యాయం చేయండి



**మహబూబాబాద్ జిల్లా బయ్యారం: శుభ తెలంగాణ :.** మండలంలో జగత్ రావు పేట పంచాయితిలో గిరిజన కుటుంభం నివాసం ఉంటుంది . కష్ట పడి ఇంటి జాగా స్థలం కొని దానిలో పశువుల పాక వేసుకొని జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు . ఆ భూమిని కబ్జా చేసేందుకు బయ్యారం ఎంపిపి అనుచరులతో మంగళవారం పశువుల పాకను ద్వసం చేసి నిప్పు పెట్టారని బాదిత గిరిజన కుటుంబం బాణోత్ కుమారి , భర్త కోటి మీడియా ముందు తన గోడును తెలిపారు . వారు తెలిపిన వివరాల ప్రకారం తమ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారని , నివాస గృహం ను నిర్మించేందుకు 14.3. 2019 సంవత్సరంలో చేపూరి రంగయ్య వద్ద రెండు గుంటల భూమి ని ఖరీదు చేశామని , గుంటకు 90 వేల రూపాయల చొప్పున డబ్బులు కట్టినట్లు తెలిపారు . ఆసమయంలో ఎంపిపి నాన్న , వారి బందువులు అందరికి తెలిసే తీసుకున్నామని స్థలం ను కొనే సందర్బంలో ఏమి మాట్లాడలేదని ఆస్థలం మాదే అని ఎందుకు చెప్పలేదని అలా చెబితే ఆస్థలం జోలికి వెళ్లే వారం కాదని అన్నారు. ఇప్పుడు అధికార పార్టిని అడ్డు పెట్టుకొని మాపై మాస్థలం కబ్జా చేసేందుకు భయ భ్రాంతులకు గురి చేస్తూ బౌతిక దాడులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . మంగళవారం సాయంత్రం పశువుల పాకను ద్వసం చేసి నిప్పు పెట్టారని అన్నారు . అధికారులు మా పై దాడులు చేసిన వారిని చట్టపరంగా శిక్షించాలని వేడుకున్నారు. దీనిపై స్తానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై ఎస్ ఐ ఉపేందర్ ను వివరణ కోరగా జగత్ రావు పేట భూ పంచాయితి కోట్యా,ఎంపిపి మౌనిక వారి అనుచరులపై పిర్యాదు అందినదని , దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**దీనిపై ఎంపీపీ మౌనిక వివరణ**

దీనిపై బయ్యారం ఎంపిపి చేపూరి మౌనికను వివరణ కోరగా మా ఇంటి స్థలం వాస్తు పరంగాలేదని కోట్య పశువుల పాక మాదే అని , మంగళవారం మాఇంటి వద్ద దేవుడిని పెట్టుకునే సందర్బంలో మా బందువులు వచ్చారని వారిని ఇష్టాను రీతిలో కోట్యా కుటుంబం దూషించారని ఎవరిపై దాడులు చేయలేదని మాపై నే దాడులు చేశారని అన్నారు.

# సచివాలయ ఉద్యోగిని రిమూవ్ చేసిన ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**శుభ తెలంగాణ :** ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం బేస్తవారిపేట సచివాలయం – 2 లో డిజిటల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న దండు శ్వేత ప్రస్తుతం డిప్యూటేషన్ మీద కంభం –1 సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తుంది. ఉద్యోగ నిమిత్తం వికలాంగత్వం సర్టిఫికెట్ పెట్టి ఉద్యోగం పొందియున్నారు. ఆ సర్టిఫికెట్ నకిలీ సర్టిఫికెట్ అని కలెక్టర్ దృష్టికి ఫిర్యాదు వచ్చింది. ఈ విషయంపై ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ విచారణ జరపగా ఆమె పొందుపరిచిన వికలాంగత్వం సర్టిఫికెట్ నకిలీ సర్టిఫికెట్ గా నిర్ధారణ కావడంతో ఈ విషయాన్ని ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ బేస్తవారిపేట ఎంపీడీవో కార్యాలయానికి రిమూవ్ లెటర్ రావడం జరిగింది. దండు శ్వేతను విధుల నుండి తొలగిస్తున్నట్టు బేస్తవారిపేట ఎంపీడీవో ఎస్ చెన్నకేశవరెడ్డి తెలిపారు.

# అబ్దుల్లాపూర్మెట్ మండల నూతన కాంగ్రెస్ కమిటీ నియామకం..

- మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా కొత్త ప్రభాకర్ గౌడ్ మరోసారి నియామకం.
- 60 మందితో పూర్తిస్థాయి కమిటీని ప్రకటించిన టిపిసిసి ఉపాధ్యక్షులు ఇబ్రహీంపట్నం మల్ రెడ్డి రంగారెడ్డి...



**అబ్దుల్లాపూర్మెట్, జూలై 19 శుభ తెలంగాణ :**అబ్దుల్లాపూర్మెట్ మండల నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బండ రావిరాల గ్రామానికి చెందిన కొత్త ప్రభాకర్ గౌడ్ రెండోసారి నియమితులు కావడం జరిగింది. రాష్ట్ర పార్టీ అందజేసిన ఉత్తర్వులను బుధవారం మధ్యాహ్నం తోర్రుర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగింది. మండల అధ్యక్షుడుతో పాటు దాదాపు 60 మందితో కూడిన నూతన కార్యవర్గాన్ని ప్రకటించి అందరికీ నియామక పత్రాలు అందజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కార్యకర్తల సంక్షేమం కోసం పదవి తీసుకున్నవారు పనిచేయాలని. బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల మధ్యలో ఉంటూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేయాలని కోరడం జరిగింది. పనిచేసే వారికి పదవులు వస్తాయని, అందరికీ గుర్తింపు ఉంటుందని అది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని తెలియజేశారు. మండల కమిటీతో పాటు అనుబంధాల సంఘాల కమిటీల నియామకం చేపట్టి త్వరలో గ్రామాల, మండలం వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీని మరింత ముందుకు తీసుకుపోతామని మల్ రెడ్డి రంగారెడ్డి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, మండల ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, స్థానిక జడ్పిటిసి సభ్యులు బింగి దేవదాస్ గౌడ్, పెద్ద అంబర్పెట్ మున్సిపల్ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీ పై తప్పుడు ప్రచారం సిగ్గుచేటు.



**ఇచ్చిన హామీలు నెరవేర్చుకోలేని కెసిఆర్ ప్రభుత్వం ప్రగల్బాలు పలకడం మానుకోవాలి.**

**బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలుగా ప్రజాధనంతో నిర్మించిన రైతు వేదికలు.**

**కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కాపీ కొట్టి ఒక్క పథకాన్ని కూడా పూర్తి చేయని కేసీఆర్ ప్రభుత్వం.**

**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎస్సీ, గిరిజన, బీసీ బందు, రైతు రుణమాఫీ లపై తొలి సంతకం.**

**టిపిసిసి మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వర్ రావు.**

**(తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**కర్ణాటక రాష్ట్రంలో గెలుపుని చూసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారాలు చేయడం సిగ్గుచేటని.. రెండుసార్లు అధికారంలో ఉండి కూడా ఇచ్చిన హామీలు నెరవేర్చుకోలేని కెసిఆర్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై అవాకుల చివాకులు పేలితే సహించేది లేదని.. తానా సభలలో రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను వక్రీకరించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే గత ప్రభుత్వాలకు పట్టిన గతే కెసిఆర్ ప్రభుత్వానికి తప్పదని టిపిసిసి మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వరరావు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండలం ముఖ్య నాయకులు కార్యకర్తలతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తినేని సోమేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాధనాన్ని వృధా చేసి రైతు వేదికలను నిర్మించి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలుగా మార్చుకున్నారు తప్ప.. ఈ రైతు వేదికలు మందు బాబులకు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా నిలిచాయి తప్ప... ఈ రైతు వేదికలతో రైతులకు ఒరిగిందేమీ లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2004 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మరుసటిరోజే ఉచిత విద్యుత్ రైతుల రుణమాఫీ పై మొదటి సంతకం చేసి పథకాలను అమలు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నామని ప్రగల్బాలు పలుకుతున్న ప్రభుత్వం రైతుల మధ్య కూర్చొని ఎన్ని గంటలు రైతులకు విద్యుత్ ఇస్తున్నారో బహిరంగ చర్చకు సిద్ధమా...? అని ఆయన సవాల్ విసిరారు. తానాసభలలో పిసిసి అధ్యక్షులు మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను వక్రీకరించి రైతులకు సరిగ్గా ఎనిమిది గంటల నాణ్యమైన విద్యుత్ ఇస్తే సరిపోతుందని మాట్లాడిన మాటలనే తారుమారు చేసి ఉచిత విద్యుత్ వద్దని రేవంత్ రెడ్డి అన్నట్లు దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని అన్నారు. దళితులకు దళిత బంధు, అర్హులైన వారికి మూడెకరాల భూమి, ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గొల్ల కురుమలకు గొర్రెల బంధు పథకం, నిరుద్యోగ భృతి, రైతుల రుణమాఫీ, ఇన్ని ఇస్తామని ప్రగల్బాలు పలికిన కేసీఆర్ ప్రభుత్వం ఏ ఒక్క పథకాన్ని పూర్తిగా అమలు చేయకుండా వాటిని అటకెక్కించిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం కాదా అని విమర్శించారు. ఏ పథకాన్ని పూర్తి చేయకుండా ఇటీవల కుల చేతివృత్తుల వారికి రుణాలు లక్ష రూపాయల రుణం అందజేస్తానని చెప్పి చేతివృత్తుల వారు దరఖాస్తు చేసుకుంటే వచ్చిన ఆదాయం కూడా కులాచేతి వృత్తుల వారికి రుణాలు అందజేయకపోవడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్యాస్ సిలిండర్ ను 500 రూపాయలకే కే అందజేస్తామని.. మరియు దళిత బంధు తో పాటు గిరిజన బీసీ బందులు కూడా అమలు చేస్తామని.. రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు ఏకకాలంలో అమలు చేస్తామని.. నాణ్యమైన ఉచిత విద్యుత్ 24 గంటలు అందజేస్తామని... పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలందరికీ ఐదు లక్షల రూపాయలతో రెండు పడక గదుల ఇల్లు నిర్మిస్తామని.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు రాజస్థాన్ కర్ణాటక లలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రంలో కూడా అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం ఉచిత విద్యుత్ గురించి మాట్లాడే అర్హత మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు లేదని... ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్లే చరిత్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుదని విమర్శించారు. వర్ధన్నపేట మహబూబాబాద్ నియోజకవర్గాలలో స్థానికేతర ఎమ్మెల్యేలు బరిలో ఉంటున్నారని మంత్రి ఎర్రబెల్లికి వినతి పత్రాలు ప్రజలు ఇస్తున్నారని... పాలకుర్తి నియోజకవర్గం లో నిలబడ్డ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ది స్థానికేతరుడు కాదా అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బుద్ధి తెచ్చుకొని తన సొంత నియోజకవర్గానికి వెళ్లిపోయి ఇతరులకు అవకాశం కల్పిస్తే మంచిదని లేనియెడల పాలకుర్తి ప్రజలు ఓటుతో తగిన గుణపాఠం చెప్పి నిన్ను నీ సొంత నియోజకవర్గానికి పంపించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పాలకుర్తి నియోజకవర్గం జర్నలిస్టులకు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 20 నుండి 25 మందికి ఇంటి స్థలాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని గుర్తు చేశారు. జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేస్తానని కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గతంలో ఇచ్చిన విలేకరులకే మరోసారి ఇండ్లు ఇచ్చి నిజమైన నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం చేశారని... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే గతంలో లబ్ధి పొందిన విలేకరులకు మినహాయించి.. అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులందరికీ సొంత జాగా తో పాటు రెండు పడక గదుల ఇల్లు నిర్మించి అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్, ఓబిసి మండల అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, ఫతేపురం సర్పంచ్ గూడెల్లి వెంకన్న సోమ నరసమ్మ, వెలికట్టే వార్డు సభ్యులు ప్రతి కంతం దేవేందర్ రాజు, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు రాంపల్లి రవి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ధారావత్ దేవేందర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాస్ గౌడ్, మండల నాయకులు జూకంటి వెంకన్న, నలమాస అశోక్ గౌడ్, నలమాస వీరబాబు గౌడ్, తాండాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యాప్తంగా భారీ నుండి అతి భారీ వర్షాలు

- ప్రజలు రైతులు జాగ్రత్తగా ఉండాలి-సబ్ ఇన్స్పెక్టర్ పిల్లల రాజు




**శుభ తెలంగాణ** పెద్దవంగర మండల ప్రజలు వర్షాలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతుంది రైతులు, ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండాలి.రైతు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్, విద్యుత్ వైర్లు ముట్టుకోవద్దు.వర్షం పడడంతో చిన్న పిల్లలు సరదాగా అట ఆడడానికి బయటకు వెళ్తుంటారు, తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలి.చెరువులలో చేపలు పట్టే వారు జాగ్రత్తగా ఉండాలి వాహన దారులు వెళ్లే క్రమం లో స్లిప్ అయ్యే అవకాశము ఉంటుంది, కావున హెల్మెట్ తప్పకుండా ధరించాలి అలాగే రోడ్ పై లోతట్టు వాటర్ ఉన్న దాటే క్రమం లో ఒక్కసారి ఒక కర్రతో లోతు చూసిన తర్వాతే వాహన దారులు వెళ్లాలి.ఉరుములు మెరుపులు వచ్చే క్రమం లో చెట్ల వద్ద రైతులు నిలుచోవద్దు, ముఖ్యంగా లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్త వహించాలి.ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలి అన్నిపెద్దవంగర ఎస్ఐ రాజు అన్నారు.

# పట్టుబడిన అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం పట్టిక బొలెరో వాహనం

- పట్టుబడిన బొల్లెరో వాహనం డ్రైవర్ ను చూపిస్తున్న నెల్లికుదురు ఎస్సై క్రాంతికిరణ్

**శుభ తెలంగాణ :**ఈ రోజు ఉదయం 06.00 గంటల




ప్రాంతంలో మహబూబాబాద్ మండలం అమనగల్ గ్రామ నివాసి అయిన ఇళ్ళబాయిన సందీప్ %ూ/శీ% ఐల్లయ్య , 25%ఎతీం%, యాదవ, డ్రైవర్ %=/శీ% అమనగల్ వాసి ప్రభుత్వం నిషేధించిన నల్లబెల్లం, పట్టికను బొల్లెరో వాహనం నెం:%u ూ 24 ు% 0490లో అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకున్న నెల్లికుదురు స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ ఇంగ్లీష్ మెటీరియల్ పంపిణీ

**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట: యడ్లపాడు మండల పరిధిలోని దింతెనపాడు గ్రామం ఎంపీపీ స్కూల్ నందు ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో నాలుగు మరియు ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు జామెంట్రి మరియు విద్యార్థులకు అర్థమయ్యే రూపంలో మెటీరియల్ తయారుచేసి (ప్రముఖ ఉపాధ్యాయులు రచించిన) ఇంగ్లీష్ బుక్ బుధవారం స్కూల్ హెడ్మాస్టర్ టి రాజా సహకారంతో ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షుడు అడపా అశోక్ కుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు తమ వంతు సహకారం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు వీటిని అందిపుచ్చుకొని మెరుగైన విద్యను నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం స్కూల్ హెడ్మాస్టర్ రాజా మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట వారు మేము పనిచేస్తున్న దింతనపాడు స్కూల్ ని విద్యార్థులను ఎంచుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని తెలిపారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com